ఆంధ్రభూమి వివిధ వార్తా సంచిక

అదివారం, 26-7-1964

గడచినరోజులు

(గతవారం తరువాయి)

(14)

సైలు విహారాలలో గదా వున్నాము! వీటిలో సంగీతపు పోటీలు, నాటకాలు కూడా వుండేవి. శ్రీ శాకుళం సుంకి వచ్చిన సుబ్బారావుగారు "అభినవ రామాయణం" నుంచి హాస్యరసంతో ప్రదర్శించేవారు. నేను "ఆగస్టు తొమ్మిది" అనే నాటకాన్ని రచించి ప్రదర్శించాను. తరువాత "ఇంటర్నేషనల్ కోర్టు" అనే వ్యంగ్యనాటకాన్ని కూడ ప్రాపి అంతా తయారయ్యాం కాని సైలు అధికారులు వద్దనటముతో అపివేయవలసి వచ్చింది.

సైలులో నాటకము

"ఆగస్టు తొమ్మిది" అన్న నాటకము గురించి కొంత చెప్పాలి. కథావిశేషమే కాకుండా, మనం కొందరు వ్యక్తులకు కంఠంచించి రంగంమీద ప్రదర్శించిన తీరు ఎవరు ఎలా "రియాక్టు" అవుతారో. మరికొందరు చిలిపితనంతోనం ఎలా వ్యాఖ్యానాలు మొదలు పెడతారో కూడ ఈనాటక ప్రదర్శన తూపెట్టింది. కాని మా కప్పుడు దేశభక్తి, విప్లవకరము తప్ప, ప్రస్తుతం రాజకీయాల్లో చూసే "కిచకిచలు" "గిజగిజలు" మా అనుభవాలకు కొత్త!

ఈ భాగోతం అంతా "బ్లాక్ బ్రిజస్" జరిగింది. నేను, రంగశాయి, ఆచార్యులుగారు వగైరా అంతా వేషాలు వేశాము. మరో అయిదారు వేషాలున్నాయనుకుంటాను. బజారునుండి రంగులు, క్రేపుహేయరూ అన్ని తెప్పించి నిజమైన నాటకవేషాలే వేశాము.

కథాసారం యిది. వల్లకాటి జిల్లా [illegible] దివ్యయ్య 1942 ఆగస్టు 8 నాటి వరకూ మాలు విని కంగారు పడ్డారు. ప్యాంథరులు ఆవశాఖవాది అయిన ఈ కాంగ్రెస్ వాది 9 వ తేదీన అందరూ అరెస్టవటంనిచి తన గాంధీ టోపీ, ఖద్దరు జుబ్బాతనజముప్పు తెస్తాయని గ్రహిస్తాడు. కుముప్పునుండి బయట పడటానికి అన్ని జాగ్రత్తలు తీసికుంటాడు. ముందు ముందు ప్రభుత్వం ఏవైనా పత్రికల్ని బహిష్కరించినా అవే మీ తన ఇంటిలో దొరకకుండా "హిందూ" లాంటి పేపర్లన్నీ తీసి పారేస్తాడు. చందాలన్నీ రద్దుచేస్తాడు, పైకి మాత్రం తాను అజ్ఞాతవాసంలోవుండి ఈ విప్లవాన్ని నడపాలి కాబట్టి ప్రజానీకానికి ఒక సందేశమిచ్చి అదృశ్యమవడానికి ప్రయత్నిస్తాడు. "స్వగతం"లో అతడు తెలిబుచ్చే అభిప్రాయాలు మాత్రం అతని నిజస్వరూపాన్ని బయట పెడతాయి! తరువాత ఆగస్టు వుద్యమాన్ని ప్రతిబింబిస్తూ యువకులు నృత్యంచెయ్యటము, గాంధి సూత్రాలను పద్యరూపంలో తరువుతూ ప్రజా ప్రబోధం చెయ్యటంతో అట ముగుస్తుంది.

స్వగతంలో దివ్యయ్య తాను ఎంతో ప్రపంచ జ్ఞానంకల ప్రయోజకుడనని, అసలు కాంగ్రెసు నాయకులు తాము కాగు పడటం తెలియని మూర్ఖులనిఅనుకుంటూ తనలో తాను చికటంగా నవ్వుకుంటాడు. ప్రకాశం, పట్టాభి బహ్మయ్య గార్లను ప్రపంచ పోకడలు తెలియనివాళ్ళుగా చిత్రిస్తాడు, వాళ్ళ వాళ్ళదగ్గరకు లతలకులతలు ప్రయాణము వచ్చినా తప్పేస్తారేగాని "సద్వినియోగం" చేసుకోవటం చేతగాదు-తనవలె! నాటకాలలో "లాలూచీ"లకు దిగడమే ఎరగని రాజకీయ వేత్తలు వాళ్ళ అని ఈ నడిస్తాడు, ఈ నర్రవ మన నాయకులను అదిర్శ పురుషులుగా చిత్రించడానికి పుద్దేశించినట్టిది

అపార్థాలు ఎలక్షను ఖర్చులు

తెల్లటి మనవుద్దేశాలకు మసిపూసే వాళ్లు ఎప్పుడూ వుంటారు. ఆరోజుల్లో కృష్ణాజిల్లా ఎలక్షన్లలో గొట్టిపాటి బహ్మయ్య గారంటే వల్లాటి బ్రహ్మనాయనితో పోలుచుకున్న కృష్ణా పతికలో వ్రాసేవారు, యువకులైన మీ అందరికీ ఆయన ఆదర్శప్రాయుడిగా వుండేవారు. నేను ఆయన్ని అలాగే చిత్రించినా అపార్థాలు తీశారు కొందరు.

జాటమయిన మన్నాడు నేను ఆతదయావ నడుస్తూ పోతూవుంటే ఒకరికి ఇద్దరు మిత్రులు కారిపిల్లి. "ఫలే కొట్టాలె దెల్ల బహ్మయ్య మీద" అన్నారు! నేను విస్తుపోయి వీళ్ళెలా అపార్థము ఎందుకు తీశారా అనుకుంటూ ముందుకు సాగిపోతోంటే వారిగడి ముందర బ్రహ్మయ్యగారు నిలబడి కనిపించారు. "నమస్కారిమండి" అన్నాను నవ్వుతూ బహ్మయ్యగారు. "ఏమండి డాక్టరుగారూ! మేము ఎలక్షన్లలో ప్రతికముల దగ్గరనుంచి ఎంతంత డబ్బు పుచ్చుకుంటున్నామో సన్నగిలే వివరంగా, మీకే చెప్పి వాడిని గగంకి, మీరు నాటకంలో ప్రశ్నించకపోతే" అన్నారుదాంతో నాకు తల గిరిగి పోయినట్లయింది బ్రహ్మయ్యగారంటే గిట్టని వారెవరో ఈ దుష్ప్రచారం చేసు టారు. అయినా వారికి కూడ అలావే అర్థమయిందంటే నా భావనలో ఏమైనా తప్పున్నదేమో అనుకుని వారిని అడిగాను. "అయితే బ్రహ్మయ్యగారూ, మీరు రాత్రి నాటకానికి వచ్చారా?" అని "రాలేదు" అన్నారు. దాంతో నాకు కొంత మనశ్శాంతి కలిగింది. ఆ రోజు అయనకు కలిగిన అపార్థము చెప్పుడు మాటల వల్లేగాని నా భావ ప్రకటనలో లోపం వల్ల కాదని మనమ తృప్తి పడ్డది తరువాత ఒక గంట కూర్చొని మెల్లిగా నేను వారిని ఉద్దేశించి బ్రహ్మయ్యగారు ఎలాచిత్రించింది, వారికి ఎంత గౌరవస్థానం యిచ్చింది వివరంగా చెప్పాను. అప్పుడాయన జిల్లా కలెక్టరుకు, డి యస్ పి కి ప్రాసి ఆనాటి విద్యా మంత్రి తెలుస్తామని చెప్పాడు తదేమాడి జిలా అధికారులకు ప్రాసే పాళ్ళు తెలవవొద్దంటూగదా అని నేనంటే "వాళ్లేమన్నా అనని, నేను మాత్రం తెలుస్తాను. కాని లాంఛన ప్రాయంగా వాళ్ళ అభిప్రాయం కనుక్కోవాలి" అన్నారు నేను తమఫాటి" ఇంత ప్రభుత్వాన్ని ప్రజలను పెట్టుకుని మనం పగలేవా బిడ్డిని కమ్యూనిస్టుల వారినుంచి రక్షించలేమంటే నేను నమ్మనండి "అన్నాను. అందుకనే నేను తెలుస్తానని నీకు హామీ యిచ్చానుగదా" "అని నవ్వారు అట్లాగే అయన బిడ్డిని ముందర పగలు తెలిచి తర్వాత రాత్రిళ్ళు కూడ తెరపించారు, ప్రజల మీద వారికున్న విశ్వాసం అలాంటిది!

రామస్వామిరెడ్డి యార్ గారు

ఇక రామస్వామిరెడ్డి యారుగారు బహుభక్తి పరులు సైలులో ఎప్పుడూ గూడుకట్టూ, పైపంచ తప్ప చొక్కా కూడ వుండేదికాదు, ముఖ్యమంత్రి అయ్యాక చొక్కా వేసేవారు.

ఆయన హాయాములో ఇంకా "పొండి చేరి" ప్రెంచి వారి వద్ద నుంచి మనకు రావలసివుండేది ప్రెంచి ప్రభుత్వం మొండిగా అక్కడ ఉద్యమాలను అణచివేసింది రాళ్ళ పోకలు బందయినాయి. ప్రహూజీ వుపన్యాసాల ధోరణి రెడ్డి యారు గారికి నచ్చలేదు. వారు ప్రహూతో అన్నారట "పంచజీ, ఎందుకిత గందర గోళపడతారు వది మంది రిజర్వు కానిస్టేబుల్సును పంపిస్తే సరిపోయేదానికి" అని! మళ్ళీ రెడ్డి యారుగారు నిలబయిన గాంధీజీ, భగత్ సింగ్, కురల్ పాలాయణం చేస్తూండే వారు. ప్రపంచమంతా చెదిపోతున్న దనుకునే వాళ్ళలో అయనొకరు.

వారి హాయాములో ఒక సంఘటన జరిగింది. అప్పుడు కోయంబత్తూరుకు చెందిన శ్రీ అనినాళలింగం సెట్టియారు విద్యా మంత్రిగా వున్నారు. అప్పుడొక మాట కాలేజీ విద్యార్థులు నిరాహార దీక్ష మొదలు పెట్టారు. వారి కోరిక నెరవేర్చవలసినదే కాని. నిరాహార దీక్ష మంచిదికాదని నా అభిప్రాయము అయినా నేను ముఖ్య మంత్రిని సందర్శించి ఈ విషయంలో జోక్యంకలగ చేసుకోవాలని కోరాను అప్పుడాయన అన్నారు. "మీరు చెప్పేది సరేనండి డాక్టర్! ఇలా ప్రతవాడు ప్రతిదానికి ఛస్తానని అన్నం మానేసి కూర్చుంటే యిహవాళ్ళ దగ్గరకు వెళ్ళి పాదిస్తు కూర్చోగలమేనా యిక్కడ వరి. ఇలా చేస్తే వరిపాలని ఎలానడుస్తుందిచెప్పండి" అని తమ ఆతురతను తెలియపరిచారు. అట్లా అన్నారేగాని "సరిదా" అని అనినాళలింగం గారిని పిలిపించి ఒక మాటు వెళ్ళి విద్యార్థులను చూచి వారికి హామీ యిచ్చి రమ్మని పంపారు దాంతో నిరాహార దీక్షను విద్యార్థులు విరమించారు తరువాత ప్రభుత్వం వారి కోరికనుకూడ మన్నించినట్లు గుర్తు దీనిలో రామస్వామి రెడ్డియారుగారి దయార్ద్ర హృదయం తెలుస్తుంది చదువు ఎంత తక్కువవున్నా, ప్రభుత్వ నడవడానికి కావలసిన ప్రజాశేషాన్ని కాపాడించటము నిరాడంబరముగాని ప్రణాళికలో మరొకటో కాదని మద్రాసు రాష్ట్రంలో వారు రుజువు చేశారు వారి యొక్క పా కెప్పుడూ గురు భావమే వుండేది.

తరువాత ఒకసారి తంజావూరు కాంగ్రెసువాది అయిన డాక్టరు అర్ గోపాలన్ గారిని ఒక రైతు వుద్యమ సందర్భంలో పోలీసులు భూషా మందు

(మిగతా 6వ పేజీలో)

డాక్టర్ పి. తిరుమలరావు

గౌరవస్థానం యిచ్చిందీ వివరంగా చెప్పాను. దానిమీద "ఒక ముఖ మిత్రులు"కల్పించిన అపార్థంగా అయన కూడ గ్రహించి ఈ అపోహకు కారకులైన వారిని గూర్చి తలచుకుని నవ్వుకున్నాము. ఈ విధంగా ముఖ రాజకీయ వాదులు ఆడే నాటకాల గురించి తెలుసుకునే అవకాశం నాకు సైలులో ప్రసాదమంగా కలిగింది.

అప్పటికి కుర్రవాళ్ళము కావటంచేత నాయకులను దూరంగాచూసి గౌరవించటమేగాని, దగ్గరగాచేరి వాళ్ళ లోపాలనుచూచి నవ్వుకునే అవకాశం గాని, వివేకంగానిలేదు. మా మిత్రులు కొందరు. "ఏమండి ప్రకాశంగారంటే అలా వెర్రెత్తి తిరుగుతారు. వారి లోపాలు మీకేమైనా తెలుసా?" అనే వారు. ఇతర నాయకుల కంటె బహుశా వారి దగ్గర తక్కువ లోపాలున్నాయని చెప్పి తృప్తిపడే వాళ్ళము. మొత్తం మీద మా మదిర్థుసంభాషణ తరువాత బ్రహ్మయ్యగారు బాగా పన్నిహితులయ్యారు. అప్పటికీ యిప్పటికీ వారియందు నాకు గురుభావం. వారికీ నాయందు శిష్యభావం.

అప్పటి సైలు సహ వాసుల్లో డాక్టర్ కె బి మీనన్ గారొకరు కాంగ్రెసు సోషలిస్టు, పదిపన్నెండేళ్లు అమెరికాలో విద్యాభ్యాసం చేస్తూ స్వాతంత్ర్యోద్యమానికి తోడ్పడటమే కాక, యిక్కడకు వచ్చాక 42 ఉద్యమంలో పాల్గొని డెటెన్యూగా వచ్చారు అప్పుడప్పుడు అమెరికా మీద లెక్చరు యిచ్చేవారు. అమెరికాలో అయనది బ్రహ్మచారి జీవితం. నిగ్రోల సమస్యల గురించి వేసే ప్రశ్నలకు అయన జవాబులు చెపుతూండేవారు. నిగ్రోలలో అందమైన వాళ్లుంటారా? అక్కడ మీరు ఎవరినైనా పెళ్ళి చేసుకుని ఎందుకు రాలేదు? అంటూ ఏవేవో కొంటె ప్రశ్నలు కూడ అయన్ని వేసేవారు తరువాత ఈయన కేరళ సోషలిస్టు పార్టీలో ప్రముఖ పాత్ర వహించారు.

మంత్రి సంపాదన

మధురలో పెద్దలాయరైన శ్రీ వైద్య నాథయ్యర్ గారు కూడా వుండేవారు. వచ్చిన డబ్బంతా హరిజన వుద్యమానికి ఇంటిళ్ళకులకు పరిపెట్టేవారు. తమిళనాడు హరిజన సంఘానికి అధ్యక్షులుగా వుండి, మధుర మీనాక్షి దేవాలయంలోకి హరిజన ప్రవేశానికి నాయకత్వం వహించారు. గోప్పాదమంత పిలక తెల్లటి విభూది పిండికట్లతో వారి ముఖం బ్రహ్మ వర్చస్సుతో వెలుగుతూ వుండేది తరువాత రాజాజీ మంత్రి వర్గంలో మంత్రి పదవి యిస్తామంటే వీరు వద్దన్నారని వినికిడి. "వెంకు 8 4వేలు లేదే నాకుటుంబం నడవదు, అదేదో ఇప్పుడు లాయరు వృత్తిమీద తెచ్చుకుంటున్నా మంత్రికి మన్నిచ్చే వెయ్యి రూపాయిలు నాకేం సరిపోతాయి? మంత్రి అయి అప్పుల పాలయ్యే ఆ పదవకావాలా నాకొద్దు" అన్నారట రాజాజీతో.

శ్రీ పట్టాభిరామయ్యగారు పూర్వా మధుర ప్రాంతం వెళ్ళినప్పుడు పదినఆంధ్రులు ఈయన మధుర బిల్లుపోర్టు అధ్యక్షులుగాకూడ పనిచేశారు. ఇట్లా తమిళనాడువెళ్ళిన ఆంధ్రులలో రాజులు. బ్రాహ్మణులు. కమ్మహారు అనేక మంది వున్నారు. కోయంబత్తూరులో చాలా మంది "కమ్మనాయుళ్ళు" కుటుంబాలున్నాయి వీరంతా యింట్లో తెలుగు బయట అరవం మాట్లాడుతారు. మనం కోరే జాతిసమైక్యత ఈ విధంగా దక్షిణాదిన ఇదివరకే జరిగిందనుకుంటాను

ఇట్లా వెళ్ళిన "అరజాంధులు"లో శ్రీ కుమార స్వామి రాజా శ్రీ రామస్వామిరెడ్డి యారు. శ్రీ పెరు మాళ్ళ స్వామి రెడ్డియారు వంటి ప్రముఖులున్నారు. వీరిలో మొదటి ఇద్దరు సంయుక్త మద్రాసురాష్ట్ర ముఖ్యమంత్రులుగాను మూడవ వారు పరిశ్రమల మంత్రిగాను పదవులు నిర్వహించారు. రామస్వామి రెడ్డియారు. పెరుమాళ్ళస్వామి రెడ్డియారుగార్లు మాతో వెల్లూరు తంజావూరుజిల్లాలో వుండేవారు వాకు తరువాత జీవితంలో ఈ ముగురితోకూడ కొన్ని మరపురాని సంఘటనలు జరిగాయి. అని వారి పొదార్యానికి, తోటి కాంగ్రెసు వారి మీద వారికుగల విశ్వాసానికి జోహార్లు.

కుమారస్వామి రాజాగారు ముఖ్యమంత్రి అయిన కొత్తరోజుల్లో కమూనిస్టులు రణదివే నాయకత్వం కింద చెన్నపురి ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటించారు, పట్టణాలు దోపిళ్ళు, కాల్పులు హత్యలు-వీటితో ప్రజాజీవితం క్లిష్టమయి దౌర్జన్యపూరితమయింది, సర్దార్ వల్లభ పట్టుదలతో దీనిని ఎదుర్కొని పోలీసులకు వారిమీద వదలి, వారి అమానుష కృత్యాలను అరికట్టకపోతే వారికి తెలిసి వచ్చేదికాదు. ఆ పరిస్థితుల్లో కొన్నాడ బ్రిజ్జిని కొన్నాళ్లు రాత్రి పగలూ కూడ బందుచేశారు ఏరు దాటడానికి పడవలు తప్ప మరో మార్గం లేకపోవటంవల్ల చాలా యిబ్బంది పడ్డారు అప్పుడు నేను కొంతమంది మిత్రులతో శ్రీ కుమారస్వామి రాజాగారి వద్దకు వెళ్ళి "కృష్ణా బ్రిడ్జి వచ్చిన ముప్పు ఎద్దీత, కురల్ పాలాయణం చేస్తూండే వారు. ప్రపంచమంతా చెదిపోతున్న ప్రజలు దాటడానికి వదలండి" అని చెప్పాను అప్పుడాయన జిల్లా కలెక్టరుకు, డి యస్ పి కి ప్రాసి ఆనాటి రాత్రి బిడ్డి తెరుస్తామని చెప్పాడు తదేమాడి జిలా అధికారులకు ప్రాసే పాళ్ళు తెలవవొద్దంటూగదా అని నేనంటే "వాళ్లేమన్నా అనని, నేను మాత్రం తెరుస్తాను. కాని లాంఛన ప్రాయంగా వాళ్ళ అభిప్రాయం కనుక్కోవాలి" అన్నారు నేను తమఫాటి" ఇంత ప్రభుత్వాన్ని ప్రజలను పెట్టుకుని మనం పగలేవా బిడ్డిని కమ్యూనిస్టుల వారినుంచి రక్షించలేమంటే నేను నమ్మనండి "అన్నాను. అందుకనే నేను తెరుస్తానని నీకు హామీ యిచ్చానుగదా" "అని నవ్వారు అట్లాగే అయన బిడ్డిని ముందర పగలు తెరిచి తర్వాత రాత్రిళ్ళు కూడ తెరపించారు, ప్రజల మీద వారికున్న విశ్వాసం అలాంటిది!

రామస్వామిరెడ్డి యార్ గారు

ఇక రామస్వామిరెడ్డి యారుగారు బహుభక్తి పరులు సైలులో ఎప్పుడూ గూడుకట్టూ, పైపంచ తప్ప చొక్కా కూడ వుండేదికాదు, ముఖ్యమంత్రి అయ్యాక చొక్కా వేసేవారు.

ఆయన హాయాములో ఇంకా "పొండిచేరి" ప్రెంచి వారి వద్ద నుంచి మనకు రావలసివుండేది ప్రెంచి ప్రభుత్వం మొండిగా అక్కడ ఉద్యమాలను అణచివేసింది రాళ్ళ పోకలు బందయినాయి. ప్రహూజీ వుపన్యాసాల ధోరణి రెడ్డి యారు గారికి నచ్చలేదు. వారు ప్రహూతో అన్నారట "పంచజీ, ఎందుకిత గందర గోళపడతారు వది మంది రిజర్వు కానిస్టేబుల్సును పంపిస్తే సరిపోయేదానికి" అని! మళ్ళీ రెడ్డి యారుగారు నిలబయిన గాంధీజీ, భగత్ సింగ్, కురల్ పాలాయణం చేస్తూండే వారు. ప్రపంచమంతా చెదిపోతున్న

(మిగతా 6వ పేజీలో)

సరాగ పలితం

"ఆదిగో నీ వలా ఉండటం నాకేమీ నచ్చలేదు సైలూ. నిన్నటి వరకూ బాగానే ఉన్నావు. ఇంతలో నీ కేం జరిగింది?" అడోలా ఉన్న సైలజ ముఖంలోకి చూస్తూంది అజయ.

సైలజ నోరు కదపలేదు. ఏదో అవ్యక్తమయిన బాధతో దిగులుతో నత మతమౌతూన్నది! కుణాలు గడిచినకొద్దీ ఆమె వదనం విషాదావృతమౌతోన్నది. హృదయంలో ఘనీభవించిన ఆవేదనను దాచడానికి వ్యర్థ ప్రయత్నం చేస్తున్నాయి ఆమె కళ్ళు.

ఇక ఉండబట్టలేక అడిగేసింది అయ. "అదే మిటి సైలూ అలావున్నావ్? ఇలాంటి శుభ మూహూర్తానా ఉండాల్సిన తీరు ఇదేనా! లేలే! త్వరగా టాయ్ లెట్ అవు! అక్కడ మూహూర్తానికి టయిమవుతోంది. ఓహ్! ఇంక గంటే ఉంది, ఈ లోగా మనం అక్కడికి చేరుకోవాలి!" అశగా సైలజ కళ్ళల్లోకి చూసింది అయ.

ఈ సారి కూడా సైలజలో చలనం లేదు. ఎదురుగా ఉన్న గోడకి గుండా వినీలాకాశంలోనికి దృష్టి సారించింది.

సైలజ మౌనంతో అయ మనస్సులో ఆదుర్దా ఎక్కువయింది! దిగులు ద్విగుణీకృతమయింది.

"సైలూ తలేమైనానొప్పిగాఉందా? కాస్త వేడి కాఫీ కాగుతే అంతా త్వరలోనే సర్దుకుంటుంది" జాలిగా తల నిమురుతూ అంది అయ.

సైలజ తలెత్తి అయముఖంలోకి ఒక సారి పరీక్షగా చూసి తల దించుకుంది.

"అయితే నాతో ఏమీ చెప్పవన్న మాట! కాని నీ వాలకం చూస్తే పెళ్ళికి రావడానికి నీకు ఏమాత్రం ఇష్టంలేనట్లుగా ఉంది. ఇన్నాళ్ళుగానీతో స్నేహం చేసినందుకు ఇదినాకు శిక్ష కాలోలు!"

ఉన్నట్టుండి ఒక్కసారిగా సైలజ సోఫాలోంచిలేచి పోయి. గబగబా గదిలోకి వెళ్ళి తలుపులు వేసుకొంది!

సైలజ అలా వెళ్ళిపోవడంతో అయ స్టబ్బరాలై అలాగే నిలబడిపోయింది. కాస్సేపటికి వెళ్ళి గదితలుపులుతట్టింది. "సైలూ! నీ కేమైనా మతిపోయిందా? ముందు తలుపుతియ్యి, చిరుకోపంతో అంది అయ.

కాని లోపల్నుండి నిశ్శబ్దమే సమాధానంగా వచ్చింది. "అయితే నే వెళుతున్నాను." అంది అయ.

లోపల్నుంచి నవ్వుగా ఏడుపు వినిపించింది.

అయమనస్సు చిరుక్కుమన్నది: 'పిచ్చి పిల్ల. ఏడుస్తున్నావా! మరిచిన్నపిల్లలా. ఛీ ఛీరుకో." ప్రేమగాఅ ది అయ.

గదిలోనుండి ఏడుపుతోబాటు మధ్య మధ్య ఎక్కిళ్ళుకూడా వినిపిస్తున్నాయి. వెళ్ళి పోఫాలో కూర్చుంది.

* * *

గదిలోపల నిశ్శబ్దంలో చిక్కుకున్న సైలజ మంచంమీద కుప్పగా కూలిపోయింది. అపుకున్న కొద్దీ దుఃఖం పెలుబికి రాసాగింది. హృదయంలో ఏదో తెలియనిబాధ! అవ్యక్తమైన ఆందోళన! మనస్సులో అల్లి బిల్లిగా అల్లుకుపోయిన ఆలోచనలు - మర్చిపోయినగతం గర్వంగా వచ్చి కళ్ళముందు నిలబడింది.

ఇంటర్ మండి తరువాత అయా, స్నేహితురాండ్రు తన వాళ్ళింటికి వెళ్ళడం, అయ తనయింటికి రావడం తిరిగుతూ ఉండేది. అయ తనతో పరిచయమైన అయిదారు నిలల తరువాత గావల్సు ఒకరోజు—

ప్రొద్దున్నే హడావుడిగా తనయింటికి వరుగెత్తుకొచ్చి తన్నుగట్టిగా కౌగిలించుకొని ముద్దుపెట్టుకొంది నవ్వుతూ!

తనకేమీ అర్థం కాలేదు. పిచ్చిగా అయముఖంలోకి చూస్తూంది నంచుని అలాగే—

"సైలూ! అదగవేం! నేనీవాళ ఇంత ఆనందంగా ఎందుకు ఉన్నానో?" అంది అయ నవ్వుతూ తనచేతులు పట్టుకొని—

"అవునుఅయ! నిజంగా ఇవాళనువ్వు ఇంతఆనందంగా ఎందుకున్నావే! బాగా చెప్పవూ?" అంది తన ప్రతిమాటలుతూన్న ధోరణిలో—

"చెప్పనా! ఏమీలేదులే. రేపు మా అన్నయ్య వస్తున్నాడట!" అందిఅయ.

"ఓస్! అమ్మాకానికే సంతోషం దేనికి! మీ అన్నయ్యను ఎప్పుడు చూడలేదా యేమిటి?" అంది తను,

"అంతవరకూ ఉత్సాహంగా ఉన్న అయ ఒక్కసారి తన మొహం లోకి చూసింది. అయకళ్లు నిళ్ళతో నిండి ఉన్నాయి. "అవును సైలూ! నిజంగా మా అన్నయ్యను ఇంతవరకూ చూడలేదు. నేనుచిన్నగాఉన్నప్పుడే యింట్లో వాన్నగారేదో విషయంలో కోపపడి నే ఎవరికీ చెప్పకుండా రాత్రికి రాత్రే యింట్లోంచి వెళ్ళిపోయాడట. నాలుగైదు సంవత్సరాల తరువాత తను మిలిటరిలో చేరినట్లు మాత్రం ఉత్తరం రాశాడు. అప్పుడు తెలిసింది నాకూఒక అన్నయ్య ఉన్నాడని. ఆరోజు బాధతోపానికి అవధులుల్లేకపోయాయి. రేపు రాబోతున్నానని టెలిగ్రాం చేశాడు." "అయితే అదీ సంగతన్నమాట!" అంది తను.

"అవునుసైలూ! మాఅన్నయ్య రేపు వస్తున్నాడంటే నాకెంత ఆనందంగా ఉందో చెప్పలేను. అన్నయ్యను చూడాలని నామనసు తహతహలాడి పోతున్నది.

ఆ మరుసటిరోజే—

"ఈమె అన్నయ్య, నాక్లాస్ మెట్! పేరు సైలజ—" అంటూ తనను మదన్‌తో పరిచయం చేసింది అయ,

"నమస్కారం!" అంది తను విన

(మిగిలా 6వ పేజీలో)

పెద్ద కథ

గాలిలో గడ్డి పరకలు

కమలాకాంత్

సైలుబండి చరుస్తున్న ముందుకు దూసు పడకపోను.

కుపోతోంది చల్లగాలి జివ్వున లోపలికివచ్చి చక్కిలిగింతలు పెట్టోంది

హృదయం మధురభావాల మృదుల స్పర్శతో పులకించి పరవశమవుతోంది.

అందరాన్ని చుంబించే గిరి శిఖరాలు ఎత్తుగా, ఏపుగా పెరిగి. విశాలంగా పరచుకొని వచ్చగా కలకలలాడే చెట్లూ పొదలూ....

గమ్యస్థానం సమీపిస్తున్న కొద్దీ నా హృదయం లో ఏదో ఆత్రం పెల్లుబికి వస్తోంది....

మూర్తిగారి గురించి నాన్నగారు చెప్పినప్పుడు వినడమేగాని ఆయనను ఇంతవరకు ముఖాముఖి చూడనేలేదు నేను నాన్నగారు మూర్తిగారు ప్రాణస్నేహితులట. మూర్తిగారు జీవితంలో చాలా కష్టాలు పడ్డవాడనీ ఏదో అనుకొని సంఘటనతో ఆయనమనసు చలించిపోయి, దేశాలుతిరిగి వచ్చారనీ యిప్పుడు తను వెళ్ళబోయేవూరికి దగ్గరగా ఒక ప్రశాంత ప్రదేశంలో చిన్న యిల్లు కట్టుకొని, తత్వచింతనతో శాంతంగ డుపుతున్నారనీ, నాన్నగారు చెప్పారు నాన్నగారు అప్పుడప్పుడూ ఆయనదగ్గరకు వెళ్ళివస్తూనే ఉంటారు. ఆయనకు అడపదడపా ఆర్థికంగాకూడ సహాయం చేస్తూ ఉంటారని నాకు చూచాయగా తెలుసు మరి వారి స్నేహము అలాంటిది. నన్ను నా చిన్నప్పుడెప్పుడో చూచారట నేనంటే అమితమైన వాత్సల్యం చూపించే వారని... అమ్మకూడ అంటూఉంటుంది.

ఆకస్మాత్తుగా ఆయన దగ్గర నుండి కబురువచ్చింది నిన్న.... ఆయన ఆరోగ్యం బాగోలేదుట చిన్నపుడెప్పుడో చూసినన్ను .... ఒకసారి చూడాలని ఉన్నదట .... రమ్మన్నారు మమ్మల్ని అందరినీ. నాన్నగారికి ఏదో అత్యవసరమైన పని అడ్డొచ్చింది అమ్మా నాన్నగారూ రేపువస్తామన్నారు నేను బయలుదేరాను ఆయన దగ్గరకు. నాకు ఎంతో ఆతురతగా ఉన్నది. నాన్నగారి ప్రాణస్నేహితుడని.... నన్ను అమితంగా ప్రేమించేవారినీ కలుసుకో బోతున్నానని, ఒకవిధంగా ఆ- అద్వైతమేనని. చెప్పాలి....కాలేజీలకు సెలవలు గాబట్టి వరిపోయింది లేకపోతే యిప్పుడు కూడ వారిని చూచే భాగ్యం నాకు తటస్థపూలమొక్కలూ. కాయగూరలూ. పెంచుతున్నారు

యింటి వారివర ప్రాంతాల్లోని సుందర ప్రకృతి సౌందర్యం ఒక ఎత్తూ. వారి ప్రాంగణంలోని తోట అందచందాలు మరొక ఎత్తు గేటు తీసి లోపలికడుగుపెట్టూ నేలొద్దుమల్లెతడుగుల సౌరభం నన్ను ఉక్కిరిబిక్కిరి చేసింది. ఎన్నోరకాల పూలు ముద్ద గులాబీ, తీగ గులాబీ జాజిమల్లె. కనకాంబరం. సంపెంగ ఒకచేమిటి తన్మయత్వతైలో ఏలో ఏ వందనవన ప్రాంగణంలోనో విహరిస్తున్నట్లు అనుభూతి పొందాను.

యింటలో ఒక వదివయస్సానిత ఎదురొచ్చింది.... నేను ఆమెకు చిరపరిచితుడనైనట్లుగా....ఆమె ముఖంలో చిరునవ్వు చిందులాడింది.....పరీక్షగా చూసాను.... ఎట్లాటి ఎరువు. తల అక్కడక్కడ కొలకి పోయి ఉన్నది.....వయస్సు పదుబడి అయిదేళుండవచ్చు.... ఆమె నిశాలమైన నేత్రాలలో ఏవో అగాధమైన భావాలు అల్లిబిల్లిగా అల్లుకుపోయినట్టు దృగ్గోచరమైంది. ఆమె నిర్మలమైన వదనంలో ఎన్నో అనుభవాల రేఖలు. అవుళ్ళ ఆ ప్రౌఢ మూర్తిగారికి బంధువు అయి ఉండవచ్చు. ఎప్పుడో చిన్నప్పుడుకన్నుచూసి ఉంటుంది ....తత్కలితమే ఆమె పెదవులమీద చిరునవ్వు అని పరిపిత్తు కొన్నాను.

ఆమె సాధారణంగా ఆహ్వానించింది నన్ను ... రామేశ్ బాబూ!....యిప్పుడే అనుకొంటున్నాము మీ గురించి.... అమ్మా నాన్నా రాలేదేం?! అన్నారామె నన్ను దేశించి....

నేను చేతులు తోడించి నమస్కారం చేశాను....సూట్ కేసును ప్రక్కనున్న టేబుల్ మీద పెట్టూ.

"నాన్నగారికి ఏదో ఆఫీసుపని అడ్డొచ్చింది....నన్నుముందు వెళ్ళమన్నారు. బహుశః వాళ్ళు రేపువస్తారు....!" అన్నాను నమ్రతతో....

తిరిగి అన్నాను! మూర్తిగారి ఆరోగ్యం ఎలా ఉందండీ! కలుసుకోవడంతోటే చాలా ఆదరాన్నడ్డాం....అసలు నాన్నగారికి ఆఫీసు పని ఉన్నదిగాని....అయన మనసంతా యిక్కడే ఉండిఉంటుంది.... చాలా ఆదుర్దావడ్డారు....

"మూర్తిగారి దగ్గరకు తీసికెళ్తారా బాబూ!"అని ప్రక్కనున్నగదికేసుకెళ్ళారు ఆమె....నేను మౌనంగా వెంటనిలిచి

(మిగతా 4వ పేజీలో)

ASF/AMF/66 TEL

ప్రోటీనులు ఎక్కువగల అమూల్ మీ పాప అరోగ్యంగా పెరుగుటకు సరైనది

ప్రోటీనులు శరీరంలోని స్నాయువులను పెంపొందిస్తాయి – అమూల్‌లో – భారతదేశంలోని పిల్లలకు నివుణత నిర్ణయించిన–22% మాంసకృత్తులు గలవు. అమూల్‌లోని యితర పదార్థాలు మీ పాపకు ఎక్కువ శక్తినిచ్చును. తృప్తికరంగా ఇడువు ఎక్కువగుటకు తోడ్పడును. బలమైన పళ్లు, దిట్టమైన కంటిదృష్టి, మేత్తని చర్మము! అమూల్ వ్యాధి నిరోధక శక్తిని ఎక్కువ చేస్తుంది. శీఘ్రదవము, రికెట్లు, పొందురోగములనివారణకు తోడ్పడుతుంది, మీ పాపకు ఎంతో మంచిది!

జాజా పాలనుండి చేసిన అమూల్ పాల ఆహారములో మీ పాపకు కావలసిన 7 విటమిన్లు గలవు.

బాల్ స్వాస్థ్య రక్షక్

మీ బిడ్డను ఉల్లాసంగాను, ఆరోగ్యంగాను వుంచుటకు 'బాల్ స్వాస్థ్య రక్షక్' ఇవ్వండి.



ది వర్మ ఫార్మసీ ప్రై లి., పూనా-2.

డిస్ట్రిబ్యూటర్లు: వ్యరూప్ ఇండ్ సప్ప్ అబిడీ రోడ్, హైదరాబాద్.

"ఫిలిప్స్"

ఆల్ ట్రాన్సిస్టర్

రేడియోలు

నగరంలో నివసిస్తున్న ప్రభుత్వోద్యోగులకు మరియు వాయిదాలపై అడిగేవారు మాతో సంప్రదించండి!

షారేడియో అండ్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్

మల్లాన్ బజార్, ఫోన్: 2893, హైదరాబాద్

జూపిటర్

రోలింగ్ షట్టర్

ఇంజనీరింగు పనులు

L7-278 బాగారం హైదరాబాద్ క్వార్టర్ 5-28 నవజీవనగర్ ఫోన్ 35942 38779

మీనన్ ఆయిల్ యింజన్

6. HP 650 RPM డీజిల్

ఛేంబర్ సిస్టము కూల్డ్ ఆయిల్‌తో నడచును



డిస్ట్రిబ్యూటర్సు

దిజనరల్ యింజనీరింగ్ కంపెనీ

రాష్ట్రపతిరోడ్డు

సికింద్రాబాదు ఫోన్: 78054

(B.A.P.)

సహకారసంస్థల విజయము

ERUTEX FABRICS

ఈరోటెక్స్ ఫాబ్రిక్స్ దుప్పట్లు, తువ్వాళ్లు అలంకారవస్త్రములు దోవతులు, మల్లు కోరా, చొక్కాగుడ్డలు

మీదరములకు

ఈరోడ్ చేనేత

సహకార సంఘములు లి.

తయారీదారు EROTEX

గాలిలో గడ్డి పరకలు

(శీర్షిక తరువాయి)

నాను ఆమెను చూస్తుంటే వాకు అమితమైన గౌరవప్రపత్తులు ఉద్భవించినై మనస్సులో.... ఎందుకో చెప్పలేం.... కొందరిని చూడగానే మన హృదయాల్లో వారికి విశిష్టమైనస్థానం అభిస్తూ ఉంటుంది .... కారణం ఏదో జన్మజన్మాల అనుబంధాలు అయిఉండవచ్చు....!

యిలు నాలుగు గదులుగాఉన్నది.... చాల శుభ్రంగా....అద్దాలా ప్రతిఫలిస్తోంది...

గుమ్మం దగ్గర ప్రసిద్ధ చిత్రకారుని సుందర ప్రకృతి దృశ్యం చక్కటి ఫ్రేములో తగిలించబడి ఉన్నది. ఆ చిత్రంలోని రంగుల సమ్మిశ్రమం కంటికి యింపుగా కనిపిస్తోంది వాహనస్సు ఆ ప్రశాంతతలో ఆ గదిలోని చిత్రపు అందానికి పరవశమైనది

మూర్తిగారి గదిలోకి తీసుకొని వెళ్ళారామె మూర్తిగారు మంచం మీద పడుకొని విశ్రాంతి తీసికొంటున్నారు.

'మన రమేశ్ వచ్చాడు లేస్తారూ!' అన్నదామె మృదువుగా.

ఆయన పులికి పడ్డారు. హడావుడిగా, ఆతృతగా లేవడానికి ప్రయత్నం చేశారు. ఆయనమీద వున్న గౌరవతత్పరతలను, వాన్నగారి స్నేహితాన్ని పురస్కరించుకొని గౌరవభావంతో నమస్కరించాను.

ఆయనను చూస్తుంటే పూర్వం యౌవనంలో ఎంత ఆరోగ్యంగా, దృఢంగా ఉండేవారో అర్థం చేసికోడానికి ఎంతోసేపు పట్టలేదు వాన్నగారు చెప్పినట్లు ఆయన ఎదుర్కొనిన కఠోర సమస్యలు అనుభవించిన కష్టపరంపర ఆయనను యిలా కృంగదీసి ఉంటాయి. నన్ను చూస్తూ అలా నిశ్చేష్టుడై కొంతసేపు ఉండిపోయారు. చాల ఆయాసంగా ఉన్నట్లున్నది

ఓపికగా లేదు మీకు కూర్చోలేదు. పడుకొని విశ్రాంతి తీసుకోండి. నేనిక్కడ కూర్చుంటాను అని పక్క మీద ఆయన పాదాల దగ్గర కూర్చున్నాను.

ఆయన పడుకోలేదు. ఏదో మాట్లాడుదామని అనుకొంటూనే పోరు పెగలక ఏదో అస్పష్టంగా అన్నారు.

ఆయనవిశాలమైన ఫాలంభాగం జీవన సంగ్రామంలోని ఓటమికి కారణంగా అర్థంపండ్రలేని గీతల్ని పులుముకొన్నది. ఆయన నేత్రాల్లో వాత్సల్యవాహిని పెల్లుబికి వస్తోంది. నన్నుఆపాదమస్తకం క్షణకాలం పరికించింది.

అమితమైన ప్రేమ వాత్సల్యాల వలన, మితిమీరిన ఆనందం మూలంగానూ వాక్స్ఫురణ కట్టుబడిపోవచ్చు నేమో కూడా! మరి ఆయన పరిస్థితి అలాగే ఉన్నది చూస్తే.

'యిటురా బాయబా!' అన్నారు చేతులు చాస్తూ. ఆయన దగ్గరకు జరిగి కూర్చున్నాను. దిగ్గున తన చేతులతో లాక్కొని హృదయానికి హత్తుకొన్నారు. నే త్రాలు చెమర్చినై. ఆయన నేత్రాల్లో ఒక క్రొత్త వెలుగు ప్రజ్వలిస్తోంది.

'కరుణా!....ఎన్నాళ్లకుచూచావే... రమేశ్ వి!' అన్నారు. ఆమె వైపు చూస్తూ తన్మయత్వంతో.

యింతాటినుండి వాకు ఆమె జ్ఞాపకమే లేదు....ఏదో. మూర్తిగారి మొదల గౌరవ తత్పరతల మైకంలో ఏదో అన్నట్లేనో తెలిపోతున్నాను.

తెలిసింది....ఆమె పేరు కరుణాదేవి గారన్నమాట....నిజమే....నిజంగా ఆమె కరుణాన్వితే.

ఆమె ప్రక్కనున్న స్టూలు మీద కూర్చున్నది, నన్నూ. మూర్తిగార్ని ఆనందంతో చూస్తూ. ఆమెకూడ వారితో కొత్త పంతో పాన్ని పుంజుకొన్నట్లే కనిపించింది.

ఆయన వాకు జాలి దీపు... తల్లి వాత్సల్యంతో, వారి అమృత హస్తాలతో నిమిరారు. అవి యిని ఆతురంగా అడిగారు. వారు చూపే అనంతమైన వాత్సల్యామరాగాల ప్రభావంతో వాకళ్లు చెమర్చినై. కొద్దిసేపటిలోనే వాకు అలసిపోయారు. అమ్మ, వాన్నగార్ల గురించి యిని అవి అడిగి అలసట లేక పడుకు వాన్నారు.

మూర్తిగారు వాగా చిక్కిపోయి వున్నారు. నేత్రాలు నిస్తేజంగా ఉన్నై. వదనం పాలిపోయి ఉన్నది. తెగ ఆయాస పడుతున్నారు వారి జీవన సంధ్య దరిదాపుల్లోనే ఉన్నదని మాత్రం ఎవరైనా ఊహించడం అంత కష్టం గాదు.

తరువాత తృప్తిగా ఆ యిల్లాలి అమృత హస్తాల పద్దవతో పోయిగా భోంచేసాను. పరండాలో మంచంవేసుకొని విశ్రమించాను. తల్లి గాలికి ప్రాణం పలోళ్లోకి పోయింది.

పాయంత్రం అయిదింటికిగాని మేలుకువరాలేదు. లేచి మొహం కడుక్కొని మూర్తిగార్కి చెప్పి అలా షికారుకు బయలుదేరాను కాలవగట్టు వెంబడి.

కాలువ గట్టున వెళ్తూకూడ మూర్తిగారిగురించి,ఆమెగురించిఆలోచనలు.... వారి ఆప్యాయతా, ఆదరణా, మధురిమా.

నున్నాడు అమ్మా, వాన్నగారూ. నన్నాహ్వానించ్లా వచ్చేసారు. వాకే చాల ఆశ్చర్యమనిపించింది ఈ కాలంలో కావలసిన బంధువులలోకూడ కనుపించని ప్రేమాభిమానాలు, ఆ పేతలు, స్నేహితులయిన వీరిలో ఎలా ప్రవేశించి, వేస్లు పాతుకొని. బలంపుంజుకొని, పటిష్టమయ్యాయో మో నని అమ్మా కరుణాదేవిగారు, ఒక కళ్ళ నోళ్లకు పంతో పాటి రేకంతో ప్రేమాలింగనం చేసుకొన్నారు. వాన్న మూర్తిగారు పరేవరి. వారి స్నేహసంబంధానికి వా ఒడలు పులకరించింది. నిజంగా గడపడమే కష్టంగా ఉండేది. నేనేమో

భారత కమ్యూనిస్టు పార్టీ నిజస్వరూపం

స్వాతంత్ర్యసమర సమయ స్థావనయే కాంగ్రెస్ ధ్యేయమని జవాహర్ లాల్ నెహ్రూ ఆ పని కాంగ్రెస్ సమావేశంలో ప్రకటించటంతో భారత కమ్యూనిస్టుపార్టీకి వదుము విరిగిందనే చెప్పాలి నాటినుంచి వారికొక ప్రత్యేకతనా పాటించగల కార్యక్రమం లేకపోవటాన దేశంలో కమ్యూనిస్టుపార్టీ ప్రాముఖ్యత హరించి, తరమదళ ప్రారంభమయింది

ఆపని కాంగ్రెస్ అనంతరం జరిగిన రెండు జనరల్ ఎన్నికలలోను,రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ కమ్యూనిస్టులు ప్రభావ ప్రతిపత్తుంగా నిలబడ గలిగారంటే అందుకు కారణం ఆ పార్టి ఆరించిన అభిప్రాయం గాదు. ఆ పాదిగా

సాబాజీరావు

కాంగ్రెస్ చేత నిర్లక్ష్యం చేయబడిన కార్మిక రంగంలో మొట్ట మొదటగా అడుగు పెట్టిన పార్టీ కమ్యూనిస్టుపార్టీ అవటే భారతజాతి నీతి నిజాయితీలకు నిలయం. అందులో యిని కార్మికసోదరులలో కరుడు గట్టుకుపోయినై అందుచేత కమ్యూనిస్టుపార్టీ నాటినుంచి నేటి వరకూ కార్మిక రంగంలో నిలద్రొక్కుకుపోయింది కార్మికుల వోట్లు వారికి ఒక్కటిగూడ పొల్లుపోకుండా లభిస్తాయి. రెండు ఎన్నికలలోనూ ఆ విధంగానే లభించినై. కాంగ్రెస్ పార్టీ అధికారానికి వచ్చిన తర్వాత ఆ పార్టీలో ధనికవర్గం విలవిల మంటూ ప్రవేశించి, కదవులతోపం, ఎన్నికల టికెట్లుతోపం, జరిపిన త్రోక్కిసలాటలో కార్మికులు నలిగి పారిపోయిన ప్రముఖ విద్యావేత్తలు, త్యాగధనులు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులుగా కొన్ని నియోజకవర్గాలలో నిలబడుటచేత ఆయాస్థానాలు కమ్యూనిస్టులకు దక్కనవి, కొన్ని నియోజకవర్గాలలోని కాంగ్రెసు అభ్యర్థుల గత చరిత్రను జీర్ణించుకొనలేక, ఎన్నికల సమయంలో వారు జరిపిన దుండగాల గర్హించలేక, వోటింగుపాక్సును నమ్ముచేసికొన విచ్చగించని వోటర్లు కమ్యూనిస్టు అభ్యర్థుల్ని గెల్పించారు!

ఆ విధంగా, 1957 ఎన్నికలలో కాంగ్రెసుకు 51 47 శాతం వోట్లు లభిస్తే కమ్యూనిస్టులకు 12 శాతం లభించాయి. (ప్రజాసోషలిస్టులకు3.63 శాతం జనసంఘంకు 0.04 శాతం.

1962 ఎన్నికలలో కాంగ్రెసుకు 45 6 శాతం వోట్లు, కమ్యూనిస్టులకు 9 96 శాతం ప్రజాసోషలిస్టులకు 6.52 శాతం జనసంఘంకు 6 42 శాతం మాతమంగా వెలసిన స్వతంత్రపార్టీకి 7.66 శాతం.

ఐనప్పటికీ, యీ పార్టీ ప్రజల సానుభూతినిగాని, విశ్వాసాన్నిగాని ఎంత మాత్రమూ పొందలేక పోయింది. కారణం, యీ పార్టీ యొక్క ఒకే ఒక ప్రత్యేకత. అన్నిపార్టీలకు మాతృదేశం మాత్రమేవుంది-అది భారత దేశం. కమ్యూనిస్టు పార్టీకి పితృదేశంగూడ వుంది-అది రష్యాదేశం! ఆ మాట కొస్తే, పిత సంబంధం ఎప్పటిదో, ఎట్లాంటిదో వారికి తెలియదు మనకి తెలియదు. కనుగా నిస్టులకు జాతీయ దృక్పథం లేదనేకారణం చేతనే ఆదినుంచి వారి యెడ ప్రజ విశ్వాసాలలోపించివాయి పార్టీకి పునాదిలేకుండా పోయింది!

అన్నదివుండగా ఆపాకర్ష యన్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీలో కొందరు పితృదేశంగా చైనాను స్వీకరించటంతో పార్టీలో రెండు వర్గాలు తయారైనాయి ఒకటి కృష్ణోపువర్గం. యింకొకటి మావోవర్గం నేడు వీరు ప్రజాహిత కార్యక్రమాలకు స్వస్తిచెప్పి ముసా పోరాటానికి తలొగ్గినారు.

పెకింగు శక్తుల కార్యక్రమాల్ని సమీక్షించేముందు, అసలు, యీ పార్టీ ఆశయాలేమిటో వాటిలో యిం కత వరకూ కాంగ్రెసుమాయాంలో అమలు జరిగినవెన్నో, జరుగనివెన్నో-అదృష్టాన్వేషణ దేశంలో కమ్యూనిస్టుపార్టీ అవశ్యకతఎంత మేరకువున్నదో, యీ అంశాలను స్థూలవుశాస్త్రీయంగా పరిశీలిద్దాం!

కమ్యూనిస్టుపార్టీ ఆశయాలలో ప్రధానమైనదానిని యీ క్రింద అనువదించుకూ, వాటి నే టి స్థితిగతులను ప్రాకెట్టులలో వ్రాయుచున్నాను.

1 ఇనుము, ఉక్కు, యంత్రపరిశ్రమలను వంటి భారీ పరిశ్రమలను ప్రభుత్వరంగంలో వెలశాల్సాలి. (రెబిఫోను పరికరాలఫ్యాక్టరీ, హిందుస్తాన్ మెషీన్ టూల్స్ స్టీల్ ప్లాంటు, హెవీఎలక్ట్రికల్సు, భారీపరిశ్రమలు ప్రభుత్వరంగంలోనే స్థాపించబడి పురోగమిస్తున్నాయి.)

2 జాతీయ పరిశ్రమలను విదేశీ పరిశ్రమల పోటీనుంచి కాపాడాలి, (ఇండియన్ టెలిఫోన్సు ఇన్డస్ట్రీస్, పెంట్రల్ ఎలక్ట్రికల్ ఇన్డస్ట్రీస్ వ్యవహారాలు యిది పూర్తిగా అమలుపరచబడింది గాబట్టే దేశంలోతయారైనవస్త్రాలు గూడా విదేశీ మన దగ్గర పెట్టితేనేగాని మనకు లభించుటలేదు.)

3 వివిధ ప్రాంతాల సమాజంలోని వనరులను అయా పరిశ్రమల నెలకొల్పాలి. (స్వాతంత్ర్య సముపార్జనానంతరం దేశంలో వెలకొల్పబడ్డ ఎరువుల ఫాక్టరీలు సిందూరి దక్షిణార్థాక్టరీ యిందుకు ఉదాహరణలు.)

4 జాతి స్వాతంత్ర్యాన్ని రక్షించుటకు మొదట్లుగా ఆయుధ, విమాన నౌకా నిర్మాణ పరిశ్రమలను పెంపొందించాలి (విశాఖపట్నంలోని హిందూస్థాన్ నౌకా నిర్మాణసంస్థ, వివిధ ప్రాంతాలలోని ఆయుధసామాగ్రికర్మాగారాలు యిందుకు ఉదాహరణలు.)

5 తగినన్ని భారీ పరిశ్రమలు నెలకొల్పేలోగా చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించాలి. (రెండవ పంచవర్ష ప్రణాళికపూర్తిఅయ్యేసరికిమనదేశంలో కాదావు 67ఇండస్ట్రియల్ ఎస్టేటులు ముమ్మరంగానవిలేస్తున్నాయి అందులో ముప్పదివేలమందికి జీవనోపాధిలభించింది.)

6. భీమా, బ్యాంకులు, గనులు-వాటిని జాతీయం చేయాలి. (జీవిత భీమా కార్పొరేషన్ స్థాపన, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చిన్న తరహా బ్యాంకులను పెద్ద బ్యాంకులతో విలీనంచేసి, పెద్ద బ్యాంకులలోని డిపాజిట్లకు హామీ యిత్తుట-ఇది తొలిదశ).

7. ఎగుమతి వ్యాపారంలోను, భారీ పరిశ్రమలలోను లాభాలమీద పరిమితి విధించి, దాన్నిమించిన లాభాల్ని ప్రభుత్వం ఋణరూపంలో గైకొనాలి (కంపెనీల చట్టం యీ పద్ధతిలోనే తయారయింది అందుకొన్ని మార్పులు గూడ యింకా రానున్నాయి.)

8 ప్రధాన వస్తువులలో విదేశీ వ్యాపారాన్ని ప్రభుత్వమే నడిపించాలి దేశంలో ప్రభుత్వ వ్యాపార శాఖల్ని అభివృద్ధి చేయాలి (స్టేట్ ట్రేడింగు కార్పొరేషన్ ఇండియన్ ఆయిల్ కంపెనీ ఇండియన్ రిఫైనరీస్-వాటి కార్యక్రమంయిదే)

9 పెద్దలాభాలమీద, ఆదాయాలమీద కట్టు పుగా పన్నులువిధించి, కుటుంబ ఆదాయాన్ని నిర్ణయించాలి, (ఇన్ కంటాక్సు, వెల్తుటాక్సు, ఎస్టేటు డ్యూటీ వాటి ఆశయం యిదే)

10 మహారాజులు మరుగు పరిశ్రమ మూలధనాన్ని ప్రభుత్వం అప్పుగా తీసికొనాలి (వైనాదండయాత్ర పలితంగా దేశంలో అత్యధిక స్థితి ప్రకటించబడిన అవతరణం యిటాంటిదనం చాలాఖర్చుటకు వచ్చింది, యింకా వస్తోంది.)

11 అధిక జీతాలను నవరించి తగ్గించాలి (ఇప్పటికి రెండు పేకమిషన్లు నివేదిక అన్నిరకాల ఉద్యోగుల జీతభత్యాలనువరిశీలించబడ్డ జరిగింది)

12 వ్యవసాయకమతాలను నిర్మించి మిగిలిన భూమిని భూమిలేని రైతులకు పంచియివ్వాలి (ఈ ఆశయంతోనే కౌలుదారీచట్టం తయారయింది)

13 బంగార్లను గూడ భూమి లేని రైతులకు పంచియివ్వాలి. (ఇదివరకూ

(మిగతా రేవ పేజీలో)

(శీర్షిక తరువాయి)

ఇదంతా జన్మ జన్మాంతర సంబంధం వరా మూర్తి వరా రాజుగా అనే ఒకరినొకరు ప్రేమపూరిత సంబోధన, సంభాషణలు వారి స్నేహమాధురి బాంతరంగంలో క్రొంగ్రొత్త అనుభూతుల్ని ప్రేరేపించేది.

అతిశయించేవారి స్నేహవాత్సల్యాల మధ్య జన్మిచెట్ల ఊసలాటలు, పిల్లి పిట్ట విలవిలా ప్రవాహాల గలగలా రావాల యిప్పైన సంగీతాస్వాదనలో మా మహోన్నత గిరికందరాల అతిసుందర ప్రాకృతిక దృశ్యాలను వీక్షించి ఆనందిస్తూ ఉండగానే వాలుగురోజులు గడచిపోయినవని తెలిసికొని. ఆశ్చర్యపడిపోయాను

'కాలాన్ని మరపింపజేసే హృదయాన్ని మురిపింపజేసే దివ్యమైనశక్తి ప్రకృతిమాతకే ఉంటుందని అనుకొన్నాను అప్పుడు.

బయట అంతా వెన్నెల. పడుకొంటామంటే నిద్రరావడంలేదు మూర్తిగారి జీవితాన్నిగురించి, ఆలోచనలు కుప్పలుగావచ్చి పడ్తున్నాయి మస్తిష్కంలో.

దూరంగా నిలయేటిగలగలారావం. అడవిచెట్ల గాలిపాటలూ, చీకటి పురుగుల కీచుళ్ళగానాలు తెల్లనిచందమామ వల్లని అమృతకిరణకాంతులు, వెన్నెటో దూరాన చెట్టుగుబుర్లలో కారట్లాడే అనంతమైన నీరవశాంతిమ

కాసేపు తోటలో కూర్చుందామని వెళ్లాను. చల్లటి మలయ సమీరం మెల్లగా శరీరాన్ని స్పృశిస్తోంది దూరాన స్టేషన్లాదీపాలు మినుకుమినుకుమంటున్నాయి,

లోపల అంతా గాఢనిద్రలో వున్నారు వారంతా గాఢనిద్రలో మునిగిపోయి ఉంటే, నాను అవిశ్రాంతికి సుఖప్తికి ఆతీతుడులా ఏమిటో అర్థరాత్రి తోటలో వచార్లు!. వెళ్ళి వచ్చి కలో గులాబిపొద ప్రక్కన కూర్చున్నాను.

గులాబి, జాజిమల్లెల పరిమళ మిశ్రమం మత్తుగావచ్చి నన్ను చుట్టేసింది మూర్తిగారి ఆరోగ్యం రోజురోజుకూ క్షీణతరం కాకపోయినా,అధైర్యంగానే ఉంది. ఏవేవో ఆలోచనలు. వచ్చిన వచ్చినవై పొదా ఆ మెత్తటవన్నవి!. వా ఆలోచనలకు అవరోధం కలిగింది. ప్రక్కకుతిరిగి చూచాను.

మూర్తిగారు!. ఆశ్చర్యపోయాను. యింత అర్థరాత్రి!. గాఢనుము నిద్రి. విశ్రాంతికి ఆశతుడైన వాకు తొందరగా యింకొకమనిషి కూడా ఉన్నందుకు ఆయాసంతో మెల్లగా అడుగులేసు కొంటూ వస్తున్నారు.

ఆత్రుతతో లేచాను. వెళ్ళి ఆయన రెక్క పట్టుకొంటూ,.... 'మీరా?!.... యింకా నిద్ర పోలేదూ!?....అన్నాను.

నిద్ర పట్టడం లేదు కాబూ!.... అయినా, వాజీవితానికి నిద్ర ఎన్నడో కరువైందిలే....! అన్నారు.... ఆయన కంఠంలో తీరని విరాళ. ఆవేదనగూడు కట్టుకొని వున్నవి.

"అయినా యింత దూరం పడిన్నే అలసట గదా!.... ఎలా వచ్చారు?!" అన్నాను.

ఆయన మెల్లగా వచ్చారు. వచ్చి తిరిగి యథాస్థానంలో కూర్చున్నాం.... 'నిద్రరావటంలేదా నా యబా?!.... యిక్కడ కూర్చున్నావు?.... అన్నారు. ఆయన ఏదో చెప్పాలని ఆత్రుత కనబడుతున్నారు.

తిరిగి ఆయనే అన్నారు....రమేశ్ కాబూ!.... నీకు నిద్ర రావడం లేదుగా!.... యివాళ నీకు ఒక కథ చెప్తాను విను. కథ అంటే ఎవరిదీ కాదు. నా జీవితగాథ చెప్తాను. వీ?! అన్నారు.

నాకు చాల ఉత్సుకతగా ఉన్నది. ఎప్పటినుండో అడుగుదామను కొంటున్నాను. యివాళ ఆయనే వచ్చారు చెప్పదానికి.

'కాబు నిద్రరావడంలేదు కాబు గారూ! చెప్పండి. వింటాను! అన్నాను. ఆయనను 'కాబూగారూ' అని పిలవడం అలవాటయింది. అప్పుడప్పుడు. ఆయన మీద కాబున్న గౌరవ భావానికి ఫలితం,

ఆయన దీర్ఘంగా నిట్టూర్చారు. ఆయన కళ్ళల్లో ఏదో అనిర్వచనీయమైన విరక్తశాంతి ప్రకటమవుతోంది. యింతలో ఆయనను విపరీతమైన దగ్గు తెర కమ్మింది. కళ్ళవెంబడ నీళ్ళు వచ్చినంత పనయింది. తేరుకొని చెప్పదానికి ఉపక్రమించారు.

పాతికేళ్ళ క్రిందటి మాట 'మొదలు పెట్టారు కాబుగారు. వాకప్పుడు పాతికేళ్ళుంటయ్. ప్రపంచమంతా యుద్ధపు అగ్నిజ్వాలల్లో దహించుకొని పోతోంది. ఫాసిస్టు రాక్షసులు యితర ప్రపంచాన్నంతా కబళించి, పరభక్షణాధిపత్యంగా పలుదామనే దురుద్ధితో ముందడుగు వేసారు. మిత్రరాజ్యాలకు, సామ్రాజ్యవాదులకు. మధ్య తీవ్ర సంఘర్షణ చెలరేగింది. జపాను రాజ్యాధిపేత, యిటలీ ముసోలినీ, జర్మన్ హిట్లర్ పరమయ్యారు. మిగతా ప్రపంచమంతా ఒకటి అయింది. వారి ఆటకట్టించడానికి మనదేశం అప్పుడు బ్రిటిష్ ఆధిపత్యం క్రిందనే ఉన్నది. యువకుల్నందర్నీ సైన్యంలో చేరమన్నారు. చాలమంది యువకులు ఉత్సాహంగా సైన్యంలో చేరుతున్నారు.

అప్పుడు మాయింటి పరిస్థితులు చాల హీనంగా ఉంటూ ఉండేవి. రోజులు గడవడమే కష్టంగా ఉండేది. నేనేమో అక్కడక్కడ ట్యూషన్లు చెప్పుకొని యిరవై ముప్పై సంపాదించే వాడిని అయినా యింటికి అమ్మా వాన్నలకు చేనంటే వణేదివారు. కారణం ఆర్థికమైన యిబ్బందులే వాకుండా యింకొకటి ఉండేది

మా మేనమామ కూతురుని వాకిచ్చి చెయ్యాలని మా వాళ్ళకు బలీయమైన కోర్కె ఉండేది కాని వాకుమాత్రం యిష్టంలేదు. కారణం లక్ష్మి వా హృదయంలో స్థానం ఏర్పరచుకొన్నది యింటోవారి మొండివట్టుదలలు అర్థంలేని కోరికలను సమర్థిస్తూ. వా లక్ష్మిని దూరంచేసికొని, మా అమరాగ బంధాన్ని తునాతునకలు చేసుకోదలచలేదు ఫలితం వాన్నకు ముఖాముఖిగా స్పష్టంగా చెప్పేశాను, కోపంలో ఏమేమో అన్నారు. తరువాత బలవంతాన పెళ్ళి జరుగక తప్పదిశాదు అరోజు లక్ష్మి నా హృదయానగ్రహాలి 'నాకోసం ఎన్ని కష్టాలపాలయినావండీ' అని పజలనయకాల్లో దుఃఖం. అనందం సమ్మిశ్రితమైన చిరునవ్వు మొగంతో అంటుంటే ఆమెను హృదయానికి హత్తుకొని తలనిమురూ 'నిన్ను మోసం చేస్తానా లక్ష్మి! యీ మనల్ని ఎవ్వరూ వేరు 'యలేరు' అని ఓదార్చుతో కన్నీటిని తుడిచాను, కొన్నాళ్లు గడిచిపోయినవి.

ఒకవైపు విరక్తోద్యోగం చాలీచాలని చిల్లర సంపాదన యింటో అశాంతి, కలతలు లక్ష్మి నేను బాన్నవాళ్ళ దగ్గరే ఉంటున్నాం మేనుంటే వారికి పర్యావరణం లేదు పెద్దవాళ్ళయిన కొద్దీ మానవులకు మనస్సులు వెర్రితలలు వేస్తాయి మో కొడుకునైన నన్ను వీరి మీద వారిమీద పెట్టి తిట్టుతుండేది అమ్మ. వాన్న ఎక్కువగా మాట్లాడేవారు కాదు వాతో లక్ష్మిని పరిగా చూచేదికాదు అమ్మ సంబంధం ఆమెకు యిష్టంలేనంత మాత్రాన నవమాపాలు మోసి, కని పెంచి పెంపుమమకతో పెంచి పెద్దదేసిన ఆమెకు నేను కొడుకు. లక్ష్మి కోడలు కాలేకపోయాము యింతేకదు వారి చేయించేది లక్ష్మితో భోజనం దగ్గర వచ్చడి మెతుకులే గతిఅయ్యేని లక్ష్మికి కాని లక్ష్మికి ఎంత ఓర్పో చెప్పలేను' అని కళ్ళు తుడుచుకొన్నారు మూర్తిగారు.

అక్కడికిమ్మనేశేశాడు.....వనని చెప్పకా చేసేది, ఎన్నిఅనికా పడేది. కాలోఒక్క ముక్కరోజు చెప్పేదికాదు కాని ఆ పాట గ్రహించుకోవేళ్ళ వాకుకలేకపోలేదు. అయినా నేనూర్పువహించ్చక తప్పేదికాదు. అంటాకు ముల్లుపామేక చందంగా ఉన్నది అప్పటి వా పరిస్థితి ఎప్పుడో కోపంవచ్చినా వాకే పట్టం. నేను కాముందూ చూచుకోవాల్సి వచ్చింది.

యిక ఎటూ పాలుపోక, మిలిటరీలో చేరుదామనుకొన్నాను .... తప్పకుండా సెలెక్టు అవుతానని నమ్మకంఉంది నేను ఆ రోజులలో ఆరోగ్యంగా....బలిష్ఠంగా ఉండేవాడిని.. యుద్ధంలోచేరి జీతంపుచూ ఉంటే....ఇంటో కలతలు చాటంతట అవే సర్దుకుపోగి మటుమాయమవుతయ్యిలే అని అనుకొన్నాను. యిక లాలక్ష్మిమండి కొన్నేళ్ళు వియోగబాధ అనుభవించాలని తలచుకొని గుండెను దిటవుపరచుకొన్నాను.. నేనేమీ పెద్ద చదువులు చదవలేదు. యింటిపరిస్థితుల వల్ల పోర్తుపారంతోనే చదువుకు స్వస్తి వాక్యాలు పలుకవలసి వచ్చింది. కాని . చిన్నప్పుడు ఏ పుస్తకం దొరికితే అది తుణ్ణంగా చదివి దానిలోని లోతుపాతులు అర్థంచేసుకొంటేనే గానినిద్రపట్టేది కాదు యింగ్లీషు, తెలుగు పాఠాల్నా గొప్పతనాన్ని మెళకువల్ని పంటబట్టించుకొన్నాను. ఇంగ్లీషు భాషాజ్ఞానంమంచి పుచ్చారణతో మాట్లాడగలిగేవాడిని. కాని వాకు ఉద్యోగం రావలంటే,యింత జ్ఞానముండి ..డిగ్రీఅడ్డువచ్చింది.

చివరికి మిలిటరీలో చేరదానికి నిశ్చయించుకొన్నాను అప్పుడులక్ష్మిగర్భిణి. యింక కొన్నాళ్లు గడిస్తే మాకష్టాల్లో పాలుపంచు కోవడానికి యింకోప్రాణి యింట్లోకి అడుగుపెడ్తుంది. అలాంటి లక్ష్మిని ఒంటరిదాన్నిచేసి, కాకులు చేతిలోపడలి వెళ్ళామంటే వా అంతర్యం వెనుకఉబలేసింది కాని తప్పదు వాకభవిష్యత్తుకు .లక్ష్మి... పాప భవిష్యత్తులకు ఈ కాలాన్కలిక నిర్యోగం భరించక తప్పదు. మంచిరోజులు తప్పకుండా వస్తాయి

జతగుడ్డలు. సంచిలో పెట్టుకొని. వెళ్లబారుయూనుప ఐండికి బయలు దేరాను రెండేగుడ్డలు. పైకిఏమీ కనుపించలేదు. ఎవ్వరికీ అనుమానంకలుగలేదు మంచిదేఅయింది. తిరుగుబాండికి తిరిగివస్తూనే, కెనాలిలో ఏదో పనిఉందనీ చెప్పి బయలుదేరాను అంటు రహస్యం లక్ష్మికికూడ చెప్పలేదు చూచాయగాకూడా. బయలుదేరి వచ్చేసినతరువాత అనిపించిందికాబాకు లక్ష్మికైనా చెప్పిరావల్సిందని

బయలుదేరే ముందు ఆ రాత్రి లక్ష్మితో అన్నాను: నన్ను పెద్దాడి చాలా కష్టాలు పడ్డావు లక్ష్మి! అని

మీరు వా కళ్ళముందుంటేచాలు! యివన్నీ కష్టాలాబాకు? అయినా వా హృదయాన్ని అప్పించిన, మీరు వాహారయ్యారు. నాకింకేమిలోటు?. యిక డబ్బంటారా?. అది యివాళఉంటుంది రేపుపోతుంది. దానిదేముంది నేను ఎంత భయానక హాలాహలాన్నయినా, అమృతప్రాయంగా చవి చూస్తాను. యిక అన్నది వా లక్ష్మి సజల నయనాలతో బాల్లో దుద్దకంతతో.

ప్రేమానురాగాలను ధనపు వంచులతో పోలిచేయకుండా, నిర్మల నిష్కల్మష ప్రేమను ప్రదర్శించే బాలక్ష్మి ఉత్తమోత్తమురాలు.

తిరిగి రెట్టించాను. నిజంగా చాయకుండా చెప్పలక్ష్మి! నన్ను కట్టుకొని నువ్వు సమిముఖం అనుభవించావ చెప్పు. లోలోపల బాధపడట్లా? బహుశః మొదట వాస్థితి యింతహీనంగా ఉంటుందని అనుకొని ఉండవు జీవితాంతం యిలాగే మనజీవితం బాధలతో గడపాల్సిఉంటే నన్ను కట్టుకొన్నందుకు పశ్చాత్తాప పడకావేమోకూడా!

లక్ష్మి నిర్మల నేత్రాంచలాలల్లో కన్నీరు ఉబికివచ్చింది ఆదాటున కూర్చుని వా పాదద్వయాన్ని తన హస్తాలతో స్పృశిస్తూ. విషాద మూర్తి అయి అన్నది నాకేం బాధలేదు మొదటనుండీ మీపరిస్థితులు స్థితిగతులు పూర్తిగా తెలుసును. యింత కన్నా హీనంగాఉన్నా అవన్నీ మీకోసరం తప్పక సహిస్తాను వాకు మీ అచంచలమైన ప్రేమా సాగాలు కావాలి అంతే. జీవితాంతం మీరన్నట్లుగా యిలా వా ధామయ జీవితాన్ని గడపడానికికూడ నా నిశ్చయం అచంచలమైనదే కాని మన జీవితాలు చివరివరకూ యిదే స్థాయిలో ఉంటాయని మాత్రం నేను అనను .... మనచిరోజులు వచ్చి తీరుతయ్ మనకు. మనంకూడ అనందడోలికలలో ఊగిసలాడుతాము. అలా ఆశించాలి మరి. !

ఆమె దృఢ మనోగత భావాలకు దీటావటమకు అశావాదిత్వానికి వా మనస్సులో పేని వా కుంచుకొన్నాను వాలక్ష్మి వాతో, బాధ్యతతో సహకరిస్తుంది. వాకేమీ అనుమానం లేదు యిక వాజీవితాన్ని తీర్చిదిద్దుకోడానికి మార్గాన్వేషణ చేయవలసింది నేను

ఎన్ని ఓటములు చవిచూసినా మానవుడి హృదిలో ఆశలపేది లేకమంతైనా వా పయోగాలో అమూల తప్పకుండా ఉంటుంది వాకూ ఆ ఆశాకిరణం పసో అంతరాళంలో ఎక్కడో వ్రపందిస్తోంది. "మంచిరోజులు వస్తాయి వాకు కూడా" అనుకొన్నాను దృఢంగా.

తీరా యిల్లు వదలివచ్చేసిన తరువాత లక్ష్మిని విడిచి... కొన్నాళ్ళు దూరంగా ప్రవాసానికై వెళ్ళిపోతున్నానే తలంపు లాగానే మనసు తల్లడిల్లిపోయింది

కెనెడాకు చేరాను మిలిటరీ రిక్రూటింగు ఆఫీస్ అక్కడే ఉన్నది ఆఫీసుకు వెళ్లాను. చాలాంటి యువకులు చాలామ